

## బెంగాలీ కథ

# లగ్గం జోడ

**గోపాల్** బంద్‌కు లగ్గం కరారైంది. లగ్గం పత్రిక గూడ పెట్టుకున్నరు. లగ్గం తారీఖు దగ్గరికి రానే అచ్చింది. అత్తగారోళ్లు లగ్గం బట్టల జోడ వెట్టింండ్రు. టైలరాయినె ఇంటికి తెచ్చియ్యంగనే.. ఉప్పొస ఆగక పాయె! అండ్ల కొత్త బట్టలాయె! ఏసుకొని అద్దంల జూసుకునేటాళ్లకు అంగీ రెండించులు జరంత పెద్దగైంది. తెల్లార్తె లగ్గమాయె.. పెండ్లి పిల్లగాడాయె! అంగీ పొడుగవుడు నామోషీ అనిపిచ్చి.. రెండించులు కత్తిరిచ్చియ్యాలె అంట శిరుబుర్ర మంట అవుతలికి వోయిండు. గీ కతంత గోపాల్ అమ్మానాయినెలు, అక్క శెల్లెండ్లు సూశింండ్రు. పాపం! కొడుకు లగ్గం రోజే నారాజైతె ఎట్లని.. ఆళ్ల అమ్మ రెండించులంత అంగీ కత్తిరిచ్చి కుట్టి అల్మారల వెట్టింది. కొంచెం సేపయినంక.. ఆళ్ల పెద్దక్క గూడ సప్పుడు జెయ్యకుంటవోయి.. రెండించులంత కత్తిరిచ్చి కుట్టి, ఆన్నే వెట్టివోయింది. అటెనక్క శిన్నక్క, శెల్లె అందరూ.. 'పాపం పెండ్లి పిల్లగాడాయె! నారాజైతె ఎట్ల!?' అనుకుంట, ఒగలకు తెల్వకుంట మరొగలు.. అంగీని నపరో రెండించులు కత్తిరిచి కుట్టింండ్రు. తెల్లార్తె లగ్గం! 'ఏమైతె అదైంది. రెండించుల పొడుగే కదా!' అనుకొని, గోపాల్ బంద్ అంగీ తొడుక్కునేటాళ్లకు.. అది ఎనిమిదించులు శిన్నగై.. బొత్తంత గనిపియ్యవట్టింది. సూశినోళ్లంత నవ్వవట్టింండ్రు. ఏమైందో సమజ్‌గాక గోపాల్ బంద్ హైరానా వడ్తాంటె.. ఇంటిల్లిపాదికీ ఏమైందో ఎరికైంది. సప్పుడు జెయ్యకుంట చుప్‌చాప్‌గ ఎక్కడోళ్లక్కడ మాయమై పోయింండ్రు. రాత్రి పొడుగున్న అంగీ.. తెల్లారెవరకు పొట్టిగెట్లయ్యిందో తెల్వక కండ్లు తేలేశిండు గోపాల్ బంద్.

... ✍ పత్తిపాక మోహన్



### టంగ్ ట్విస్టర్స్



Scissors
sizzle,
thistles
sizzle

### పూరించండి






**బొమ్మల ఆధారంగా ఖాళీలను పూరించండి.**

### పెద్దల మాట



మనుషులను గాయపరచడం ఎంత తప్పో.. మనసులను గాయపరచడం కూడా అంతే తప్పు!

**- సోక్రటీస్**

### జతచేయండి



**కింది బొమ్మలను వాటి సరైన నీడలతో జతచేయండి**

### చెప్పుకోండి

- తెల్లని సువాసనల మొగ్గ. ఎర్రగా పూసి.. మాయమైపోతుంది?

  **- కర్పూరం.**
- అన్నిటి కన్నా విలువైనది. అందరికీ అవసరమైనది?

  **- ప్రాణం.**
- రాళ్ల అడుగున విల్లు. విల్లు కొసన ముల్లు?

  **- తేలు.**

### పద్యం - భావం

**కుండ కుంభమండ్రు కొండ పర్వతమండ్రు
యుప్పు లవణమండ్రు యొకటి గాదె?
భాషలింతె వేఱు పరతత్త్వమొకటే
విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం :** సంస్కృతంలో కుండను కుంభం అంటారు. ఉప్పును లవణం అంటారు. కొండను పర్వతం అంటారు. ఇక్కడ భాష మాత్రమే వేరు. కానీ, అసలు పదార్థం ఒక్కటే. అలాగే మీరు రామ అనండి, అల్లా అనండి.. కేవలం పేర్లు మార్చే కానీ.. పరమాత్ముడు ఒక్కడే. భాష వేరైనా భావమొక్కటే. మతాలు వేరైనా మనుషులు ఒక్కటే!